చెన్నైదే ఎల్‌క్లాసికో

ముంబైపై ఉత్కంఠ గెలుపు

మెరిసిన నూర్ అహ్మద్

రచిన్, గైక్వాడ్ అర్ధ శతకాలు

నూర్ (4/18)

చెన్నై: ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లుగా ఉన్న ముంబై ఇండియన్స్ (ఎంఐ), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) మధ్య జరిగిన ఈ సీజన్ తొలి 'ఎల్‌క్లాసికో' పోరులో చెన్నైదే పైచేయి అయింది. ఎంఏ చిదంబరం స్టేడియంలో ఇరుజట్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన 'లో స్కోరింగ్ థ్రిల్లర్'లో చెన్నై.. 4 వికెట్ల తేడాతో గెలిచి మెగాటోర్నీని విజయంతో ఆరంభించింది. టాస్ గెలిచి ముందు ప్రత్యర్థిని స్పిన్ ఉచ్చులో బంధించిన సీఎస్‌కే.. ఆ జట్టును 155/9కే పరిమితం చేసింది. ఈ సీజన్‌లో చెన్నైకి ఆడుతున్న ఆఫ్గానిస్థాన్ స్పిన్నర్ నూర్ అహ్మద్ (4/18) స్పిన్ మాయకు తోడు ఖలీల్ అహ్మద్ (3/29) పేస్‌కు ముంబై నిలవలేకపోయింది. తిలక్ వర్మ (25 బంతుల్లో 31, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్ కాగా తాత్కాలిక సారథి సూర్యకుమార్ యాదవ్ (29), దీపక్ చాహర్ (15 బంతుల్లో 28 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్సర్లు) ఫర్వాలేదనిపించారు. ఛేదనలో ఒక దశలో చెన్నై.. 78/2తో పటిష్టంగా కనిపించింది. రుతురాజ్ గైక్వాడ్ (26 బంతుల్లో 53, 6 ఫోర్లు, 3 సిక్సర్లు) క్రీజులో ఉన్నంతసేపు చెన్నై స్కోరు రాకెట్ వేగాన్ని తలపించింది. కానీ ముంబై స్పిన్నర్ విఘ్నేశ్ (3/32) స్పిన్‌తో ఆతిథ్య జట్టు విజయం కోసం చెమటోడ్చక తప్పలేదు. గైక్వాడ్‌తో పాటు దూబె (9), హుడా (3), కరన్ (4) నిష్క్రమించినా రచిన్ రవీంద్ర (45 బంతుల్లో 65 నాటౌట్, 2 ఫోర్లు, 4 సిక్సర్లు), జడేజా (17) చెన్నైని విజయతీరాలకు చేర్చారు. ఆఖర్లో జడ్డూ రనౌట్‌గా నిష్క్రమించడంతో ధోనీ క్రీజులోకి రాగానే చిదంబరం స్టేడియం హోరెత్తిపోయింది. నూర్ అహ్మద్‌కే 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

రచిన్ (65*)

తిప్పేసిన నూర్

ముంబై తొలి ఓవర్‌లోనే రోహిత్ శర్మ వికెట్‌ను కోల్పోయింది. ఖలీల్.. రోహిత్‌ను డకౌట్ చేయడంతో పాటు రికెల్టన్ (13)నూ క్లీన్‌బౌల్డ్ చేసి ముంబైని ఆదిలోనే దెబ్బకొట్టాడు. విల్ జాక్స్ (11)ను అశ్విన్ బోల్తా కొట్టించాడు. 8వ ఓవర్లో బంతిని అందుకున్న నూర్.. తన రెండో ఓవర్లోనే సూర్యను బోల్తా కొట్టించాడు. వికెట్ల వెనుక ధోనీ అద్భుత స్టంపింగ్‌తో సూర్య ఇన్నింగ్స్‌కు తెరపడింది. 13వ ఓవర్లో నూర్.. రాబిన్ మింజ్ (3), తిలక్ (31)ను ఔట్ చేసి ముంబైకి డబుల్ స్ట్రోక్ ఇచ్చాడు. తన చివరి ఓవర్లో అతడు నమన్ (17)నూ బౌల్డ్ చేశాడు. నాలుగు ఓవర్లలో అతడు ఒక్క బౌండరీకి కూడా ఇవ్వలేదు.

సంక్షిప్త స్కోర్లు

ముంబై: 20 ఓవర్లలో 155/9 (తిలక్ 31, సూర్య 29, నూర్ 4/18, ఖలీల్ 3/29); **చెన్నై:** 19.1 ఓవర్లలో 158/6 (రచిన్ 65 నాటౌట్, రుతురాజ్ 53, విఘ్నేశ్ 3/32, దీపక్ 1/18)

రైజర్స్ వైల్డ్‌ఫైర్

సన్‌రైజర్స్ హైదరాబాద్ 286-6 • రాజస్థాన్‌పై భారీ విజయం

'ప్లే విత్ ఫైర్'..ఈ ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ స్లోగన్! ఫైర్ కాదురా బాబు ఇది వైల్డ్‌ఫైర్ అంటూ రైజర్స్ బ్యాటర్లు ఉప్పల్‌లో రికార్డుల హోరు సృష్టించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లను చీల్చిచెండాడుతూ సుదీర్ఘ ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యుత్తమ స్కోరు (286)ను తమ పేరిట లిఖించుకున్నారు. అభిషేక్‌శర్మ, హెడ్ జోరుతో మొదలైన రైజర్స్ పరుగుల వరద ఇషాన్ కిషన్ ధనాధన్ సెంచరీతో పతాక స్థాయికి చేరుకుంది. రైజర్స్ తరపున తొలి మ్యాచ్ ఆడుతున్న పాకెట్ డైనమైట్ ఇషాన్.. ఉప్పల్‌లో రాజస్థాన్ బౌలర్లను ఊచకోత కోశాడు. కండ్లు చెదిరే ఫోర్లు, సిక్స్‌లతో అభిమానులను హోరెత్తించాడు. భారీ లక్ష్యఛేదనలో జురెల్, శాంసన్ అర్ధసెంచరీలతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయారు. ఈ సీజన్‌లో హైదరాబాద్ తమ ప్రత్యర్థులకు కాస్కోండి అంటూ హెచ్చరికలు పంపి 18వ సీజన్‌ను అదిరిపోయే రికార్డులతో మొదలుపెట్టింది.

ఇషాన్ సూపర్ సెంచరీ

ఇషాన్‌కిషన్ (106*)

1 2016 నుంచి ఐపీఎల్ ఆడుతున్న ఇషాన్‌కు ఈ లీగ్‌లో ఇదే తొలి శతకం. గతంలో అతడి అత్యుత్తమ స్కోరు 99.

6సిక్స్‌లు), శాంసన్(37 బంతుల్లో 66, 7ఫోర్లు, 4సిక్స్‌లు) అర్ధసెంచరీలతో ఆకట్టుకున్నారు. సిమ్రన్‌జీత్‌సింగ్ (2-46), హర్షల్‌పటేల్ (2-34) రెండేసి వికెట్లు తీశారు. ఇషాన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

రైజర్స్ ధనాధన్:

అందరూ ఊహించినట్లుగానే గత సీజన్‌కు కొనసాగింపా? అన్నట్లుగా సన్‌రైజర్స్ బ్యాటర్లు ఆది నుంచే వీరవిహారం చేశారు. ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయని నైజంతో బరిలోకి దిగిన రైజర్స్ ఓపెనర్లు అభిషేక్ (11 బంతుల్లో 24, 5 ఫోర్లు), హెడ్.. రాయల్స్ బౌలర్లకు పట్టపగలే చుక్కలు చూపించారు. ఫజుల్లా ఫారుఖీ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో వరుసగా రెండు ఫోర్లు బాదిన అభిషేక్ తన ఉద్దేశమేంటో చెప్పకనే చెప్పాడు. మరో ఎండ్‌లో హెడ్ తానేం తక్కువ కాదన్నట్లు బౌండరీలు బాదడంతో రైజర్స్ స్కోరు మొదటి నుంచే రాకెట్ వేగాన్ని తలపించింది. ఫారుఖీ వేసిన 3వ ఓవర్‌లో అభిషేక్ హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగితే హెడ్ భారీ సిక్స్‌తో విరుచుకుపడ్డాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన తీక్షణ..అభిషేక్‌ను ఔట్ చేయడంతో తొలి వికెట్‌కు 45 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అభిషేక్ ఔటయ్యాడని ఊపిరి తీసుకునేంత లోపే ఇషాన్ రూపంలో మరో సునామీ రాయల్స్‌ను ముంచెత్తింది. రెండో బంతి నుంచే దంచుడు మొదలుపెట్టిన ఇషాన్..మళ్లీ వెను దిరిగి చూసుకోలేదు. హెడ్ బాదుడుకు జోఫ్రా ఆర్చర్ బలయ్యాడు. ఐదో ఓవర్లో అతడు వరుస బంతుల్లో 4,6,0,4,4,4తో 23 పరుగులు స్కోరు బోర్డుకు జతచేశాడు. పవర్‌ప్లే పూర్తయ్యే సరికి రైజర్స్ వికెట్ నష్టానికి 94 పరుగులు చేసింది. తుషార్ 10వ ఓవర్‌లో భారీ షాట్ ఆడబోయిన హెడ్.. హెట్‌మైర్ క్యాచ్‌తో రెండో వికెట్‌గా వెనుదిరుగడంతో 85 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఇక తన వంతు అన్నట్లు నితీశ్‌కుమార్‌రెడ్డి వచ్చి రావడంతోనే రాయల్స్ బౌలర్లకు ఫోర్‌తో స్వాగతం పలికాడు.

టీ20ల్లో 250+స్కోర్లు

హైదరాబాద్	భారత్
4	3
3 (సర్రే)	

ఇషాన్ 'పవర్' హిట్టింగ్:

ఈ సీజన్‌లో తొలిసారి సన్‌రైజర్స్‌కు ఆడుతున్న ఇషాన్‌కిషన్ తన సత్తాఏంటో చేతల్లో చూపెట్టాడు. జాతీయ జట్టులో రీఎంట్రీ కోసం ఎదురుచూస్తున్న ఈ జార్ఖండ్ డైనమైట్ పవర్ హిట్టింగ్‌తో అభిమానులను అలరించాడు. ఎక్కడా గేర్ మార్చకుండా ఆడిన ఇషాన్..ఆర్చర్ 13వ ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లతో 25 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇక లాభం లేదనుకుని తీక్షణను తీసుకొచ్చిన కెప్టెన్ పరాగ్ ప్రయత్నం నెరవేరింది. షాట్ ఆడే ప్రయత్నంలో మిడాఫ్‌లో జైస్వాల్ క్యాచ్‌తో నితీశ్ వెనుదిరుగడంతో రైజర్స్ 208-3 స్కోరు చేరింది. దీంతో తక్కువ ఓవర్లలో 200 మార్క్ అందుకున్న జట్టుగా రైజర్స్ నిలిచింది. ఓవైపు వికెట్లు పడుతున్నా..ఇషాన్ మాత్రం ఒత్తిడికి లోనుకాకుండా నింపాదిగా బ్యాటింగ్ కొనసాగించాడు. మరోవైపు క్రీజులోకి వచ్చిన క్లాసెన్ (34)..కిషన్‌కు జత కలువడంతో ఇన్నింగ్స్ స్వరూపం మారిపోయింది. ఆర్చర్ 18వ ఓవర్‌లో క్లాసెన్ 4, 4, 4, 4 బాదితే కిషన్ మరో ఫోర్‌తో 23 పరుగులు జత కలిశాయి. సందీప్‌శర్మ 19వ ఓవర్‌లో క్లాసెన్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరుగగా, వరుసగా రెండు సిక్స్‌లతో ఇషాన్ రైజర్స్ అరంగేట్రం మ్యాచ్‌లోనే సూపర్ సెంచరీతో కదంతొక్కాడు.

స్టేడియం అటెండెన్స్
32,470

ఐపీఎల్‌లో అత్యధిక టీమ్ స్కోర్లు

287-3	హైదరాబాద్ X బెంగళూరు	2024
286-6	హైదరాబాద్ X రాజస్థాన్	2025
277-3	హైదరాబాద్ X ముంబై	2024

ఒక మ్యాచ్‌లో హయ్యస్ట్ రన్స్

549	ఎస్‌ఆర్‌హెచ్ Xఆర్‌సీబీ	(2024)
528	ఎస్‌ఆర్‌హెచ్ X రాజస్థాన్	(2025)
523	ఎస్‌ఆర్‌హెచ్ Xముంబై	(2024)

అత్యధిక పరుగులు ఇచ్చుకున్న బౌలర్

0-76	ఆర్చర్	(2025)
0-73	మోహిత్‌శర్మ	(2024)
0-70	బాసిల్ థంపీ	(2018)

సంక్షిప్త స్కోర్లు:

హైదరాబాద్: 20 ఓవర్లలో 286-6(ఇషాన్ కిషన్ 106 నాటౌట్, హెడ్ 67, తుషార్ 3-44, తీక్షణ 2-52), **రాజస్థాన్:** 20 ఓవర్లలో 242-6(జురెల్ 70, శాంసన్ 66, హర్షల్ 2-34, సిమ్రన్‌జీత్ 2-46)

హైదరాబాద్, ఆట ప్రతినిధి: ఐపీఎల్-18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అదిరిపోయే బోణీ కొట్టింది. నిరుటి సీజన్ జోరును ఏమాత్రం తగ్గకుండా కొనసాగిస్తూ భారీ విజయంతో కదంతొక్కింది. ఆదివారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 44 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత ఇషాన్ కిషన్(47 బంతుల్లో 106 నాటౌట్, 11ఫోర్లు, 6సిక్స్‌లు), ట్రావిస్ హెడ్(31 బంతుల్లో 67, 9ఫోర్లు, 3సిక్స్‌లు) చెలరేగడంతో హైదరాబాద్ 20 ఓవర్లలో 286-6 స్కోరు చేసింది. ఐపీఎల్ చరిత్రలో ఇది రెండో అత్యుత్తమ స్కోరు. తుషార్ (3-44), తీక్షణ(2-52) రాణించారు. లక్ష్యఛేదనలో రాజస్థాన్ 242-6 స్కోరుకే పరిమితమైంది. జురెల్(35 బంతుల్లో 70, 5ఫోర్లు,

జురెల్, శాంసన్ పోరాడినా..

భారీ లక్ష్యఛేదనలో రాజస్థాన్‌కు సరైన శుభారంభం దక్కలేదు. 24 పరుగులకే జైస్వాల్(1), కెప్టెన్ పరాగ్(4) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఈ క్రమంలో జురెల్, శాంసన్..రైజర్స్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. వీరిద్దరూ దూకుడే లక్ష్యంగా ఆడుతూ లక్ష్యాన్ని అంతకంతకు కరిగించే ప్రయత్నం చేశారు. భారీ షాట్లతో విరుచుకుపడుతూ అభిమానులను అలరించారు. ఇన్నింగ్స్ సాఫీగా సాగుతున్న క్రమంలో శాంసన్, జురెల్ వెంటవెంటనే ఔట్ కావడంతో రాజస్థాన్ ఓటమి ఖరారైంది. ఆఖర్లో హెట్‌మైర్(42), శుభమ్ దూబే(34 నాటౌట్) ఆకట్టుకున్నా లాభం లేకపోయింది.

దీప్తికి బంగారు పతకం

ఖేలో ఇండియా పారాగేమ్స్‌లో సత్తా చాటిన తెలంగాణ క్రీడాకారులు

హనుమకొండ చౌరస్తా, మార్చి 23: న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న 2వ ఖేలో ఇండియా పారాగేమ్స్-2025లో 400 మీటర్ల అథ్లెటిక్స్ టీ-20 కేటగిరి ఈవెంట్లో దీప్తి(58.20) బంగారు పతకం సాధించింది. లాంగ్‌జంప్‌లో కనకప్ప టీ-44 కేటగిరీలో 5.30 మీటర్స్ డిస్టెన్స్‌తో కాంస్య పతకం గెలుపొందారు. ఆదివారం ఈ టోర్నీలో భారత్ రెండో స్వర్ణం సాధించింది. పది మీటర్ల షూటింగ్ ఈవెంట్‌లో తెలంగాణకు చెందిన షూటర్ శ్రీధర్.. బంగారు పతకం సాధించాడు.పది మీటర్ల షూటింగ్ ఈవెంట్‌లో పావని కాంస్య పతకంతో మెరిసింది. పతక విజేతలు, కోచ్‌లు, మేనేజర్లను పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గడిపల్లి ప్రశాంత్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, అసోసియేషన్ మెంబర్స్ అభినందించారు.

భారత మహిళల జట్టుకు రజతం

సెపక్‌తక్రా ప్రపంచకప్

పాట్నా: సెపక్‌తక్రా ప్రపంచకప్‌లో భారత మహిళల జట్టు రజతంతో సత్తా చాటింది. బీహార్ రాజధాని పాట్నాలో జరుగుతున్న ఈ పోటీలలో భాగంగా ఆదివారం జరిగిన ఉమెన్స్ డబుల్స్ ఫైనల్‌లో భారత్.. 0-2 (9-15, 9-15)తో మలేషియా చేతిలో ఓడింది. 20 దేశాలు పోటీపడుతున్న ఈ టోర్నీలో మహిళల డబుల్స్ ఈవెంట్‌ను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి కాగా మొదటి ప్రయత్నంలోనే భారత జట్టు రజతం దక్కించుకోవడం విశేషం. పురుషుల డబుల్స్‌లోనూ భారత జట్టు కాంస్యం గెలిచింది. ఈ టోర్నీలో భారత జట్టు ఇప్పటికే ఒక రజతం, మూడు కాంస్యాలు సాధించగా మరో మూడు విభాగాల్లో పతకాలు దక్కించుకునే దిశగా ముందుకు సాగుతోంది.

సిరీస్ కివీస్ వశం

నాలుగో టీ20లో పాక్ పరాభవం

మౌంట్ మాంగనుయ్: సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను న్యూజిలాండ్ మరో మ్యాచ్ మిగిలుండగానే సొంతం చేసుకుంది. బే ఓవల్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన నాలుగో టీ20లో కివీస్.. 115 పరుగుల భారీ తేడాతో నెగ్గి సిరీస్‌లో 3-1 ఆధిక్యాన్ని సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 220 పరుగుల భారీ స్కోరు చేసింది. ఫిన్ అలెన్ (20 బంతుల్లో 50, 6 ఫోర్లు, 3 సిక్సర్లు), కెప్టెన్ మైఖేల్ బ్రాస్‌వెల్ (26 బంతుల్లో 46 నాటౌట్, 5 ఫోర్లు, 2 సిక్సర్లు), సీఫర్ట్ (22 బంతుల్లో 44, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) వీరవిహారం చేశారు. ఎప్పుడెలా ఆడుతుందో తెలియని పాక్.. ఛేదనలో 16.2 ఓవర్లలో 105 పరుగులకే కుప్పకూలింది.

మోహ్సిన్ స్థానంలో శార్దూల్

లక్నో: గత డిసెంబర్‌లో ముగిసిన ఐపీఎల్ వేలంలో అమ్ముడుపోని టీమ్‌ఇండియా పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్‌కు బంపరాఫర్. 2025 సీజన్‌లో అతడు లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడనున్నాడు. ఆ జట్టు పేసర్ మోహ్సిన్ ఖాన్ గాయంతో సీజన్‌కు దూరమవడంతో లక్నో యాజమన్యం ఆ స్థానాన్ని శార్దూల్ (రూ. 2 కోట్లకు)తో భర్తీ చేసింది.

సైకిల్‌పై వెళ్లి.. సమస్యలు తెలుసుకొని

సైకిల్‌పై రామాయంపేటకు వస్తున్న మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ దంపతులు

రామాయంపేట, మార్చి 23 : మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదివారం ఉదయం తన భార్యతో కలిసి మెదక్ జిల్లాకేంద్రం నుంచి సైకిల్‌పై బయలుదేరి 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామాయంపేట పట్టణానికి చేరుకున్నారు. స్థానిక బస్టాండ్‌ను సందర్శించి ప్రయాణికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో బస్సు మహిళా ప్రయాణికులతో మాట్లాడి మహాలక్ష్మి పథకం అమలు గురించి ఆరాతీశారు. అనంతరం తన సతీమణితో కలిసి బస్సులో టికెట్ తీసుకొని మెదక్‌కు ప్రయాణించారు. ఇటీవల కలెక్టర్ దంపతులు పొలాలను సందర్శించి వరినాట్లు వేశారు.

రాహుల్‌గాంధీ మాటలకు విలువేది?

మొదటిపేజీ తరువాయి...

సందర్శించి యూనివర్సిటీ పరిరక్షణకు కాంగ్రెస్ తరపున పాటుపడతామని రాహుల్ ఇచ్చిన మాటకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటున్నదని లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలకు పూర్తి వ్యతిరేకంగా రాష్ట్రంలో పాలన సాగుతున్నదని ఆరోపించారు. విద్యార్థులు, హెచ్‌సీయూ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని భూముల వేలాన్ని ఆపేలా నిర్ణయించాలని రాహుల్‌గాంధీని కోరారు.

వ్యతిరేకిస్తున్న ప్రముఖులు

హెచ్‌సీయూ భూములను వేలం వేస్తామన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రముఖులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇటీవల ప్రముఖ సినీ దర్శకుడు నాగ్ అశ్విన్, ప్రొఫెసర్ హరగోపాల్ ప్రభుత్వ నిర్ణయాన్ని ఎండగట్టారు. సామాజిక మాధ్యమాల్లో యూనివర్సిటీ విద్యార్థులకు మద్దతుగా పెద్దఎత్తున నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ఆదివారం డెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు యూనివర్సిటీని సందర్శించి భూములను ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించడానికి వీల్లేదని స్పష్టంచేశారు.

తరుణ్‌భాస్కర్ అసహనం

రేవంత్ సర్కార్‌పై ప్రముఖ టాలీవుడు దర్శకుడు తరుణ్‌భాస్కర్ అసహనం వ్యక్తంచేశారు. హెచ్‌సీయూ భూములను అమ్మేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ పోస్టు చేశారు. దాన్ని నెటిజన్లు ఎక్స్‌లో పోస్టు చేయడంతో చర్చనీయాంశమైంది. 'తెలంగాణ ప్రభుత్వం హెచ్‌సీయూ భూములను వేలం వేసి రూ.10 వేల కోట్లు సమీకరించడంపై సైబరాబాద్‌వాసులు నిరసన వ్యక్తం చేస్తున్నారు' అని అందులో రాసి ఉండటం గమనార్హం.

ఓయూ, పీయూ వీసీల లొల్లి!

- **ఓయూ ప్రొఫెసర్‌ను రిజిస్ట్రార్‌గా నియమించుకున్న పీయూ వీసీ**
- **రిలీవ్ చేయని ఉస్మానియా వీసీ**
- **ఉన్నత విద్యామండలి అధికారుల వద్దకు చేరిన పంచాయితీ**

హైదరాబాద్, మార్చి 23 (నమస్తే తెలంగాణ): పాలమూరు యూనివర్సిటీ (పీయూ) రిజిస్ట్రార్ నియామకంపై రచ్చ జరుగుతున్నది. ఓయూ వీసీ వర్సెస్ పీయూ వీసీ అన్నట్టుగా పరిస్థితి తయారయ్యింది. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రమేశ్‌బాబును, తమ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా నియమించుకుంటూ పాలమూరు వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో తనను రిలీవ్ చేయాలంటూ రమేశ్‌బాబు ఓయూ వీసీకి దరఖాస్తు సమర్పించారు. అయితే, తనకు తెలియకుండా, కనీసం సమాచారమివ్వకుండా తమ వర్సిటీ ప్రొఫెసర్‌ను రిజిస్ట్రార్‌గా నియమించడం పట్ల ఓయూ వీసీ కినుక వహించారు. ఆదివారం వరకు రమేశ్‌బాబును రిలీవ్ చేయలేదు. అయితే, మూడు నెలల క్రితమే ఓయూకు చెందిన ప్రొఫెసర్ చెన్నప్పను పాలమూరు వర్సిటీ రిజిస్ట్రార్‌గా నియమించారు. ప్రొఫెసర్ చెన్నప్పకు ఐసీఎస్సార్ ప్రాజెక్ట్ రావడం వంటి కారణాలు చూపుతూ ఆయన స్థానంలో ప్రొఫెసర్ రమేశ్‌బాబును రిజిస్ట్రార్‌గా నియమించినట్టు చెప్తున్నారు. ఓయూ వీసీ మాత్రం రిలీవ్ చేసే విషయంపై మొండికేసినట్టు సమాచారం.

పెద్దల వద్దకు పంచాయితీ

ఇద్దరు వీసీల మధ్య పంచాయితీ విద్యాశాఖ పెద్దల వద్దకు చేరింది. కొత్త రిజిస్ట్రార్ నియామకంపై ఇద్దరు వీసీలు ఒకరిపై ఒకరు ఉన్నత విద్యామండలి అధికారులకు ఫిర్యాదు చేసుకున్నారు. తన వర్సిటీ ప్రొఫెసర్‌ను రిజిస్ట్రార్‌గా నియమించుకునేటప్పుడు కనీసం సమాచారమివ్వకపోతే ఎలా? మూడు నెలల క్రితమే ఒకరిని పంపించాం. మళ్లీ ఇంకొకరిని అంటే ఎలా? అనిఓయూ వీసీ కుమార్ ప్రశ్నించినట్టు సమాచారం. పాలమూరు వర్సిటీ వీసీ జీఎన్ శ్రీనివాస్ సైతం ఉన్నత విద్యామండలి అధికారులకు ఫోన్‌లో ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ఉన్నత విద్యామండలి అధికారులు ఓయూ వీసీని సముదాయించేందుకు ప్రయత్నించినా ఆయన ససేమిరా అనడం కొసమెరుపు.

బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్‌పై కేసు?

- **బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేశారని న్యాయవాది ఫిర్యాదు**
- **యాప్ ఇచ్చిన డబ్బులను విదేశాలకు మళ్లించారని ఆరోపణ**

హైదరాబాద్, మార్చి 23 (నమస్తే తెలంగాణ): బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేశారన్న అభియోగాలతో ప్రముఖ సినీనటులు నందమూరి బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్‌పై హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయినట్టు తెలుస్తున్నది. చైనాకు చెందిన 'ఫన్88' అనే బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేశారని, దానివల్ల ఎంతోమంది యువత ఆర్థికంగా నష్టపోయారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ప్రముఖ న్యాయవాది రామారావు తెలిపారు. చైనా యాప్ నుంచి వచ్చిన డబ్బులను మ్యూల్‌ఖాతాల ద్వారా ముగ్గురు నటులు విదేశాలకు మళ్లించారని రామారావు ఆరోపించారు. ఫిర్యాదుకు ఆధారాలను జత చేసినట్టు చెప్పారు. ఈ మేరకు పోలీసులు ముగ్గురు నటులపై కేసు నమోదు చేశారని తెలిపారు. తెలంగాణ గేమింగ్ సవరణ చట్టం-2017, డిజిటల్ మీడియా కోడ్ కింద బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయడం నేరమని ఈ సందర్భంగా చెప్పారు. దేశ భద్రతకు ముప్పుగా మారిన బెట్టింగ్ యాప్స్, వాటి యాక్సెస్‌ను బ్లాక్ చేయాలని, బీఎన్ఎస్ చట్టాల కింద, ఐటీ యాక్ట్‌లోని 66 ఎఫ్, బీ సెక్షన్ల ప్రకారం సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసులను రామారావు అభ్యర్థించారు.

నీటి కోసం ఓయూ విద్యార్థినుల ఆందోళన

ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థినులు అర్ధరాత్రి ఆందోళన బాట పట్టారు. సెంటినలీ హాస్టల్‌లో సరిపడా నీరు రావడం లేదంటూ విద్యార్థినులు ఆదివారం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని మండిపడ్డారు. కాగా, విద్యార్థినుల ధర్నాపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్పందించారు. ప్రజాపాలనలో కనీసం చెడిపోయిన బోరుకు మరమ్మతు చేయించే పరిస్థితి లేదా అంటూ ప్రశ్నించారు. - ఉస్మానియా యూనివర్సిటీ

అమరచింతలో ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన ప్రజలు

వనపర్తి జిల్లా అమరచింత రాంగనగర్ కాలనీలో నాలుగు రోజుల నుంచి తాగునీరు సరఫరాలేకపోవడంతో కాలనీవాసులు ఆదివారం ఖాళీ బిందెలు తీసుకొని ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. దీంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీసులు వచ్చి మున్సిపల్ అధికారులతో మాట్లాడించి తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. - అమరచింత

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Thigulla Krishna Murthy.** Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.